తాడిమళ్ళ: రాజగోపాల శతకము

13241

శ్రీరస్తు.

తాడిమళ్ల రాజగోపాల శతకము.

ఇది

మంగు వెంకటరంగనాథరావుగారిచేత,

ముద్రించి ప్రకటింపబడియె.

మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ.

శ్రీ వేంకటేశ్వర విద్యానాగర ముద్రాక్షరశాలం

1913

వెల 0—2—0

శ్రీరస్తు.

తాడిమళ్ల రాజగోపాల[stamp]

శ్రీకృష్ణనెవ్వరు సేవింపుచుందురో వైకుంఠ
పురమున వారుఘనులు। కమలనాభుని చిత్తకమలం
బులోనున్న వసుధలో మెలగెడు వాడురాజు। ఘన
ము మెండుగ గూర్చి ధన్యులెందఱునైన స్వామిభక్తు
లతోటిసాటిరారు। హరినామకీర్తన లతిభక్తి చేసి
నవారిదుష్కర్మముల్వదలిపోను। గలియుగమునం
దొనర్చునఘంబు లెల్ల। బాసిపోగాక వెంబడి బడి
యురావు। కల్లగాదయ్య శ్రీతాడిమళ్లివాస। రాజ
గోపాలనీపూజ తేజమయ్యె॥ ౧॥ నాథుండు బహు
మందినాటకస్త్రీలతో గలసియున్నాడనిక బురువిం
టి। మగువలతో గూడి మఱచియున్నాడటరా
ధపై గృపయేలరాకపోయె। బిలిచినప్పుడు ప్రీ
తి జేసినవాడె యతివరో యిపుడేల యలిగినాడు
నెలతరో నావల్లనేరమేమున్నది మాటాడమనినీవు
మందలించి। గట్టిగానిపుడు కృష్ణుని బట్టితెచ్చి। మన

సుదీర్ఘపెయీవేళమరలిరావె॥తరుణినీవేగియిచటి
కితాడిమళ్ల। రాజగోపాలుడేగ దేరాజవదన॥౭॥ నా
థుని కస్తూరినామంబుగన్గొనికలికియెవ్వతెవాసిగొ
గిలించె। పక్కచునాయింటి దగ్గరరాకుండమా
టున బెట్టినమగువయెవతె। పోయియీపసులకొ
ప్పించినదెవ్వతె దానికినాయుసురుగులుగాక। దొ
సమంచెన్న కముకులాడెవ్వతె మన్న నరాపించి
మరులుగొల్పె। దానికోరికె లీడేర్చెదైవమిపుడు।
యెంతయాసక్తితోనున్న నెంతగదవె॥తరు॥౭॥ కౌస్తు
భమణిహారకంకణంబుల జూచిరానియ్యదైనయా
రమణియెవతె। నాసాగ్రమందున్న నవమౌక్తికము
జూచి వలచిన దెవతె నావల్లభునిని॥హరిచందనము
మేననలదికొన్న దిమూచి పరిమళగంధవతెపక్క
జేరె। శంఖుచక్రములున్న హొంక మెవ్వతెచూచిబ
లవంతమునవాని భ్రమలుగొల్పనతివయెవ్వతెదా
రిపొసద్దగించి। వదలకను గొనిపోయెనావల్లభునిని
తరుణినీవేగి॥౮॥నన్న జాజులసాబగెన్న నేమిటికినా
పతినన్ను విడనాడిపల్కనపుడు। రమణిరొకృష్ణు
డు రాడాయెననిమదితళ్కుచీరయుగట్టి దలపు

రాదు। వనితరో నాయేడు వారాలసొంపుల బరి
కొనివిప్పను నాకుభ్రాంతిలేదు।ఆభరణాలంకృతాంగి
నైయేనున్న ఫలమేమికృష్ణుడు వలచిరాడు। యెన్ని
సొగసులుగలిగిన నేమిఫలము। కలికికృష్ణుడు వ
చ్చుట గాదె సొంపు॥తరుణి॥౫॥ కృష్ణునితోడనుగ్రీ
డింపమదిగోరిపడతిరాధిక సన్ను బంపెనయ్యా। జో
డుగానినుగూడి జూడమాడుటకునై సోలుచు బ్రితి
జాముచూకుచున్నయ్యా। చందురు కాకకుసఖియతా
ళగలేక యుస్సురుస్సురుననుచుండునయ్యా। మద
నుడు శరములు మానకవేయగ మగువనీపై జింత
మానదయ్యా। యనుచుబోధించి యీమాటలన్ని
చెప్పి। సారెదికృష్ణునిదేవమ్మనుండరాంగి ॥తరు॥౬॥ప
ద్మగర్భునివ్రాత బదిహార మొనరింప పశపు శేయెం
తటివారికైన ।బగతుదైయాబ్రహ్మాబలవంతముసన న
న్ను కుత్సితునకు నేలకూర్చెనమ్మ। వేసదారికి నేను
వెలదినైయుండగ సుపతిరో సంసార సుఖమెటుం
గ। మున్ను నీరీతులనన్ని యుజూచిన యప్పుడేకాద
నిచెప్పనైతి। ననుచు నీవేళ నామాటలడిగరాదలం
చినమ్మని నినుబిలిపించితింతె॥తరుణి॥ ౭॥ వేపల్లెవాడ

లో గాపైన కృష్ణుని గూర్చిన నీకిత్తుగుండ్లపేరు । చెలియరోయీవేళ జెలికాని తెచ్చిన సఖియరో నాబన్న సరములిత్తు । వగకాని నీవేళ వదలక తెచ్చిన కలికిరో పాజులకమ్మలిత్తు । మొగమిచ్చి నాతోసుముచ్చటాడించిన ముత్యాల సరములు ముదితయిత్తు నెన్ని సొమ్ములునయిన నేనిత్తునీకు । నాపతినిజూపి సంత నేసయముమీఱ॥తరు॥ రా॥సఖియరో నాపతి సంశయములుమాని రాడేమి సేయుదు రాజవదన। కోమలినామీద గోపమింతేలనే తనసిగ్గుదానేల దాపదాయె।నాయీడువారిలో నన్ను గుందించుట కూడదే తనకిది గుణముగాదె। యేమి సేయుదును నే నేలాగునోర్తు—నే విరహ వేదన చేత విసికినాను। మదనబాణాగ్ని యేలాగుమానిపోను । చెలియనా వెత లేమని చెప్పుకొందు॥ తరుణి॥—॥ పగతుడైమదనుండుబాణముల్సంధించి చురుచురుకుగాన నేయజూచెనమ్మ। బాలయాత్తని వేడిబాణముల్దాకక తప్పించుకోసగ నాతరముగాదె। మోహసఖినివిషంబునూరకుండతుంగాదె పెదపిలుకాడునావెంటనంటి । జాముజామున తేచిలేమరో నాపైని తనశరంబులు జే

ర్చి చూకునంమ। యిట్టివెతలకు లోనయి యెట్టు లుండు।మంచిపనిగాదుపద్మనిమంచలించి॥తరు॥౧౦

పసుల గాపరియైన పద్మనాభుని కేను పడతినె ట్లయితినే బాల్యమునను। ఉట్టి పెట్టిన వెన్న దుట్టిగా మెక్కెడు చోరుని కేల నేసువతినయితి। గడియ గడియకు వేషగాడంచు తెలియక వెఱ్ఱిగొల్లని కేల వెలదినైతి। నవతారమూర్తియంచాన నొందితి కాని దైత్యసంహారుడంచుదలచనైతి। నతివయీవేళ రుక్మిణీ పతినిగాంచి। విసికియున్నది రంమని వేగిరంబ తరు॥ ౧౧. కలికిరో నాపతిగరుణించియీవేళ వచ్చినాకౌగిట జొచ్చునేమొ। ఊహించినీ చేత నుత్తరంబంపిన ప్రేమతో రంమనిపిలుచునేమొ యేను జేసినపూజ యెత్తరినొక వేళ దరుణినాపయి భ్రాంతి దగులునేమొ। సుదతినాపలుకులుచోద్యమైతోచిన వడి వడి నొక వేళ వచ్చునేమొ। పడతిరో నాదుకౌగిలి పంజరమున। జేర్చిపోగడెయెట్టులైన జెలిమికాని। తరు॥ ౧౨. బాగుగాశేషాహిపానుపుపై బవళించితినంచు గర్వించవగునె। వంతగింపుచు గొల్లభామలయిండ్లలో బొంచియుండుట

దన కందివితంబె। నాతిరో తనవంటి నాథునినమ్మి
న చింతతో బవళింప జెల్లునటవె। గొల్లవానికి
రాజకూతురు నియ్యఁగా తల్లితండ్రులకిది ధర్మమ
గునె। పసులగాపరికీలాగు బడతిజేసి। కూర్చెగద
నన్ను దైవంబు కుటిలబుద్ధి। తరు॥ ౧౩. సఖియరో
యాతని సంప్రదా యార్థంబు వినుచెప్పెదనునీకు
విశదముగను। దనతల్లి గుణములు దక్కించి చూ
చిన బుత్త్రులగని చంపు పుణ్యశాలి। తనయక్క
గుణములు దరమటే యెంచనునైదుగురికి రాణి
యైన గరిత। తనయన్న గుణములు దానేయెఱుం
గును దున్నకబ్రతికెడి దుక్కముచ్చు। ఇంతబహి
రంగమాతని యింటిగుట్టు। కడకుదన కెట్టు సుగు
ణంబు గలుగునంటు। తరు॥ ౧౪. విరులసరంబులు
వింతరానవరించి కొప్పుముడిలో జేర్చుకొన్న దన
వె। జిగివన్నె బంగారు చీరెయు రత్నాలు దాపినర
వికయు దాల్చెననవె। నకియపున్నమనాటి చం
దురుకన్నను మిన్నయైమెఱయుచునున్న దనవె।
నీమీద బ్రేమతో నిండారనేవేళ దైవము బ్రార్థిం
చుచానననవె। నీవురాకున్న నికనొక్క నిమిష

మైన । నెలతయసువులు తనువున నిలువవనె । త
రు॥ ౧౫. చెలియనన్నిలాగు నలయింపగానీకు తె
స్సగాదని మందలించు మిపుడు । అతివరో నన్ని
టు లాపడి జేయుట దగదనిచెప్పు మాతనికినీవు ।
భయమేమివానితో బరుషోక్తులను నైననిపుడేలరా
వనియెలమినడుగు । మతనికిగరుణరానర్థిమాట్లా
డి యీవేళ తోడితెమ్మింతినీవు । జాగుసేయకరా
గదే జాజుబోన । నానవాలందుకొని వేగ నతనిక
డకు । తరు॥ ౧౬. తరుణి నాయధరామృతముగో
రు నాపతి కిప్పుడు నినము నేనెట్టులైతి । నతనికినా
నేనుమతి దూరమైయుండ నెవ్వతెచేసెనో యెఱు
గనైతి । మగువచిన్నప్పటి మాటలచోద్యముల్ గ
లుగుగాకెపుడని గర్వపడితి । బడతినన్నందటి పా
టిగా నెంచక యెక్కువ లాలించు టెఱుగనైతి ।
నలరువిల్తునిబారికినప్పగించి । చెలియనన్నిప్పుడీరీ
తి జేసినాడు । తరుణి॥ ౧౭ అతనికినేమేమి యీన
వాలంటివా వేణువుదనచేత బూనువాడు । రహి
నొప్పు శంఖచక్రంబులుగలవాడు నఖిలశ్రీవత్స
లాంఛనముగలవాడు । కోమలి నవరత్న కుండలంబు

లవాడు కస్తూరితిలకముగలుగువాడు। నలినాక్షి స్త్రీలతోనవ్వుచుండెడివాడుకమనీయజీమూతకాంతివాడు। ఇన్ని సొగసులు గలిగినవన్నెకాని ' దెలిసి నావర్తమానము చేటుపడుచి। తరు॥ ౧౭. కమలాక్షి యడవిలో గాయువెన్నెలరీతినాడు సరసములాడడాయె। గూరిమినాయొద్ద గూర్చున్న యప్పుడైన నింతినాకొక్క ముద్దియ్యడాయె। బడతినేరమ్ముని బ్రితిమాలినప్పుడైన నగరుగంధము మేననలదడాయె। నోరాధికాయని యూహించియెప్పుడైన బ్రీతితోనన్ను దాబిల్వడాయె। నోనరనామదిజింతచేనుండజేసె। మానితంబుగ గృష్ణుని మనసురాదు। తరు॥ ౧౮. చెలగి నాతోజెల్మిజేయుచున్నప్పుడె దూరపుజర్చకు దొడరనైతి। నతివవాదముసేయడంచు దోచెను గాని యిటుమాయగాడౌట నెఱుగనైతి। వేగమెకర్పూరవిడెము మెక్కితిగానియతివ బాగాలుచే నందనైతి। భామపూబాన్పుపైబవ్వళించితిగాని కూరిమితోవానిగూడనైతి। వెలదినావెతలెంతనివిన్నవింతు। నతనిదయరాదునే నెంతయడరియున్న। తరు॥ ౨౦. చెంగల్వకొలని

లో శృంగారముగ జలక్రీడ చేడియలతో నాడు
వాని। సిగ్గులేకనువారి చీరలన్నియుబట్టి తకొ్కక
పొన్న మూనెకు్కవాని। నెకొ్కడిచోరకుం డెత్తుక
పోయెనో యంచు వ్రేతలనలయించువాని। కో
లనులోసిగ్గుచే గొంకెడువనితల వలువలిచ్చెదనని
వచ్చువాని। బైటరండిత్తునని వారి భ్రమలుబెట్టి।
హస్తములురెండు పైకెత్తుడనెడు వాని॥ తరు. ౨౧
లంచమియ్యకను రావించబొమ్మని వాని నప్పుడే
యేమైన నడుగనైతి। మొలకనవ్వులముద్దు మో
ముజూచినయంత నాతని గుణముతే నరయనైతి।
మాతల్లిదండ్రుల మాటలాలింపక కుటిలబుద్ధినిగూ
డి కోలుపోతి। వేగిరపడినేను వేడుకొంటినిగాని స
వతిపోరనుచునే జడియనైతి। కొమ్మ నాబుద్ధి కేమ
ను కొందునమ్మ। వలపుఘనమాయె నోర్వనావశ
ముగాదు॥ తరు. ౨౨ విరహతాపంబాయె విభుడిటు
రాడాయె మదితాళ్మిలేదాయె మంథయాన। వె
న్నెలాతపమాయెవిరిసరుల్ వెగటాయె నిద్దురలేదా
యె ముద్దుగుమ్మ। హర్షంబు లేదాయె నాడికల్ఘ
నమాయె నిద్దరికెడమాయె నిండునడక। కలికి నెట్టి

నమందు తలకెక్కి—యెప్పుడైన జేడెనాయిలు తోం
గిచూడడాయె। పగలురేయును దానింట బండ
నాయె। నెలతనాపొందు మదిలోన నెన్నడాయె
తరు॥ ౨౩. బాణజాలంబుల పాలుచేయగనేల కా
ముడాసిరూపు కాలిపోను। జెవ్రలుచీదరగొన।
జెలగికూయగనేల కోకిలనీయిలు కూలిపోను। ప్ర
ళయాగ్ని రూపమై పట్టుగావిసరెడుపవనుడానిను
బట్టిపాముమ్రింగ। పెన్నెలగురిపించి వేడిజూపగ
నేల చంద్రుడాసిరూపుసమసిపోను। పలచి పలపిం
చినాప్రాణవల్లభుండు। రాడనుచు వారలందఱు
గూడికొనిరి॥ తరు. ౨౪ దశరధనందన ధాత్రీశయ
చ్యుతదైతేయహరమీకు దండమయ్య। గౌతమాం
గనశాప కలుషంబుబాపిన ధర్మాత్మ హరిమీకు దండ
మయ్య। వరనరవందన వారిధిబంధనదశకంఠసం
హారదండమయ్య। గోపాలసేవిత గోపిమనోహర
తాపసనుత మీకుదండమయ్య। జానకీనాథ రాఘ
వచక్రిహస్త। రఘుకులోత్తమ దశరథ రాజతన
య॥ తరు. ౨౫ చల్లగవర్ధిల్లు సరసనద్గుణమణీ సౌ
భాగ్యమేనీకు సత్యభామ। యారోగ్యమే నీకు న

త్రివచక్రునిలేమ దీర్ఘాయువేనీకు తెరవసుమతి। మంగళమేనీకు మహనీయగుణవతి సాఫల్యమే నీకుసరసిజాక్షి। శ్రీసస్తునీకును శీతాంశుముఖిమణి కల్యాణమేనీకు గంబుకంఠి। నీవుకోరిన కోర్కులు నిత్యముగను। సఫలమాయెను భోగదే సత్యభామ॥ తరు. ౨౯ ఏమిరాకృష్ణనీ కెంతగర్వంబురా పిలిచి నబలుకవు పిరికితనమ। యాలగాపరివాని యతిభీతితనమైన గనిపెట్టిగోవుల గాయుగలవ। చీకటి యిండ్లలో బాకులాడుచువెన్న బాలుద్రావుట నీకు భయముగాదె। దూరిపొరుగిండ్లలో దొంగిలిదినకుండ చోరుడవైస్త్రీల జేరదగునె। యింతచక్రుని తనయుని సంతసమున। గనెనెమీతల్లి తన వరగర్భమునను॥ తరు. ౩౦ పసులగాపరియంచు బలుకులాడెదవేమి నాబిరుదెఱుగవా నాతినీవు। కలికిరోనానాభి కమలమందున బ్రహ్మచాతుర్ముఖంబుల జననమాయె। పాలకడలిబుట్టు పద్మాక్షిబెండ్లాడి మన్మథుగంటినే మగువనాడు। ఆదికాలము నాడె యవతారమెత్తిన మత్స్యావతారము మహిమనాదె। యుగయుగంబుల పలువిధముగ జనిం

చు। వాడనని నీవెఱుంగవే వనితపోవె॥ తరు. ౨౮ మత్స్యావతారమై మడుగులో జొచ్చియు జేపవై పుట్టుటజన్మమేమి। కుటిలబుద్ధినినీవు కూర్మావతారమై తాబేలవైనది తప్పుగాదె। వరహావతారమై వాంఛపడితిగాని ధరనీవమనుచును నెఱిగినావ। యావెన్క నారసింహావతారంబెత్తి మఱుగుజ్జు వాడవై మళ్లినావు। వేషధారికినా బ్రహ్మ వెఱ్ఱియగుచు। గూర్చినందుకు నేమనుకొందు నింక॥ తరు. ౨౯ అర్జునుకోసమై యవతారమెత్తిన కృష్ణావతారంబు గుణము వినుము। వాయుపుత్రునితోడ వాదించియర్జును డంపశయ్యను గట్టినట్టియప్పు। డాయిల్లు జెడకున్న నాక్షణంబునను దాగేరుచు హనుమంతు గూర్చినాడు। పదునొకక్షౌహిణీ బలములజంపించి యర్జునుగాచితి నతివనాడు। ధరణిలోపల నావిల్లువిరుగనీక॥ వట్టిబలుపును నాపయి బెట్టుకొంటి॥ తరు. ౩౦ వాదించుమనినీవు వద్దనుగూర్చుండి తగులాట బెట్టుట తగవుగాదు। వారువీరనుకొన్న వట్టిమాటలగూర్చి చాడీలుచెప్పుట సమముగాదు। చిన్న వాడవుగావు తన్ను లాడించను బాల్యమా యి

దినీకు ఖాగుగాను । పదియేండ్లలోపల బాలుడవై
యుండి గోవర్ధనాద్రిని గొడుగుగాను । బట్టిగో
గోపకుల వెతల్బెట్టినావు । సురవరుడు ఱాళ్లవాన
ను గురియుతరిని॥ తరు. ౩౧ అంబుజాక్షిరో వామ
నావతారుండనై బలిచక్రవర్తిని బాధలిడగ । బూని
మూడడుగుల భూమినేనడుగగ నతడుగైకొమ్మని
యంబునోయ । భూమినాకాశంబు బొత్తిగాగొలి
చిన పాదద్వయంబయ్యె బడలినాకు । మూడవపా
దంబు మోపుచోటేదన్న భీతిలితన నెత్తి బెట్టుమని
యె । నంతనాతని నేబట్టి యాజ్ఞబెట్టి । తిరిగియవతా
రమునమళ్లి దేల్చినాను॥ తరు. ౩౨ అవతార మెత్తుచు
హాతము జేయుటెగాని కొనసాగనీయవు గొల్లబి
రుదు । వంచించి మఱిగొల్ల వారలనందఱు చిక్కు
లబెట్టుచు చెలగినావు । బలిచక్రవర్తిని బంధించితివి
గాని పాపమెఱుంగవు పడుచవగుచు । సుఖమునె
రుంగగా సూటివాడువెకాని బిరుదైనచక్రని వే
రుగనవు । మర్మమున వచ్చియీలాగు మంచిఘను
ల । సంహారించుట సరసమా సరభసమున॥ తరు. ౩౩
సూర్యవంశమునందు శూరుడై వెలసిన దశరథరా

జకునదనయుడైతి। గౌసల్యనన్ను ను గర్భంబులో
మోసి గన్నదిమరిదైవ ఘటనచేత। భరతశతృ
ఘ్నులు పరగంగలక్ష్మణులనుజులు దొడ్డవారవని
గలరు। హేలంకలో నున్న రావణాసురు గెల్వ
రాజెప్పుడునులేడు రాజ్యమందు। నందుకోసము
నేవచ్చియవతరించి। విరులవసలితినిక వేయుజెప్ప
నేల। తరు ॥ ౩౪ ॥ ఎనమందున్రిపట్టపునింతులవిడనా
డినలినాక్షవరహమైనావుగావ। పదియారు వేల
యాపడతులకోసమై నరకాసురుని గొట్టినావుగా
వ। భూపతివైపుట్టి పోరజొచ్చితిగాని యాద్యవతా
రమై యలరినావ। మకరికైచాలగ మదమడంచితి
గాని సమముగా జగడము సలిపినావ చోరుడైవ
చ్చి యీలాటిఘోరవరుల। గొట్టవచ్చునె పదికోట్ల
గుంపులోన। తరు॥ ౩౫. జనకుడస్వహుశాస్త్రశాలి
సమ్ముఖమున విరువ రానట్టి విల్విరిచినాను। అతని
పుత్రికసీత నతివేగమున నేను గెల్చుకొంటిని భూ
మికీర్తికొఱకు। జోడుగా భూపుత్రికూడుక వేడ్క
ల రంగన యోధ్యా పురంబుజేరి। తల్లిదండ్రులు న
న్నదమ్ముల మెలగుచు రారాజునైతిని రమణినేను

సుదతియావేళ నన్నింత చుల్కజేసి । మాటలా
డుట యిదినీకు మంచిదటవె । తరు॥ ౩౬.

రహలక్ష్మణుండను రాజునుగాపెడి సీతను జెర
పాలుజేసినావు । మారీచువచ్చినమర్మంబు గానక
గాసిలియప్పున నేసినావు । హాలక్ష్మణాయని యా
మృగంబటు కూయ వడిగ నీకోసమై వచ్చినాడు ।
రథమెక్కి యత్తరి రావణుడరుదెంచి సీతసుభీతిల్ల
జేసినాడు । ఇంతనగుబాటు వాడవై సంతసమున ।
పల్లలాడెదు నాయెద్ద బ్రికటి తముగ । తరు॥ ౩౭.
తప్పకలక్ష్మణు దడయక గాపిడి యేగిమృగమ్మును
నేయుతరిని । హాలక్ష్మణాయని యామృగంబటు
గూయమగు వకుదుఃఖమై మరదినంపె। మారీచు
మాటయే మాయన్న గాదని భావించి తమ్ముడుబా
సచేసె । నాడగూడని మాటలాడగా దలపెట్టవనిత
రో తమ్ముడు వచ్చినాడు । రమ్యమైనట్టి ముల్లోకర
క్షకుడగు । సుదతిదశరథరాజుకు సుతుడుగాడె ।
తరు॥ ౩౮. ధరణిచో గృష్ణావతారమెత్తిననాడుతల్లి
మాటకు మీఱి తప్పినావు । ఆతల్లినిన్నెంతో యాస
క్తిబెంపగాదుండునకై చాల దూకినావు । గద్దజీవని

తల్లి పెద్దరోటనుగట్టి మద్దులబడద్రోసిమళ్లినావు ।
కుగుడియావెన్నను మఱిబుద్ధిరూపమైచెలులవ్రి
తంబుల జెఱిచినావు। చెడ్డవాడవునీచెంత జేరరా
దు । స్త్రీలనీలాగు జేయుటమేలుగాదు। తరు ॥ ౩౯
చెంగల్వకొలనిలో శృంగారవతులెల్ల జలక్రీడలా
డిన జాడగంటి । సిగ్గులేకను బట్టచీరలన్నియు వి
ప్పి పెట్టినజాడనే నట్టెగంటి । మగువరో యాచీర
మడతలన్నియుగొనిచెలియరో యాపొన్న చెట్ల
నిడితి। భామలందఱుగూడి బట్టబైటనునిల్చి ము
ష్టాటు మొ్రక్కిరి ముద్దుగాను । తగనెఱుంగవెకృ
ష్ణాతారమహిమ । యింతవాడని నాగుణమెఱుగలే
వె । తరు॥ ౪౦. ఓలలాడుచునున్న స్త్రీలయొద్దకుబో
యి సిగ్గుమాలిన శ్వేరి జెప్పవలెనె । తప్పకనీదుష్టత
నమునింతియకాని పాయక యాపనుల్సేయదగునె
వావివర్తన లేకవర్తింపుచునునీవు కోరి మేనత్తనుగూ
డదగునె । పాపమౌననకను బడతులవంచించి చె
యిమూత లొందవింప జేయదగునె। మొగ్గలంబా
యె నీదగు మొగతనంబు । సిగ్గులేకను నాతోడజె
ప్పినపుడె । తగవు లున్న విమునమధ్యాతాడిమళ్ల ।

రాజగోపాలరావయ్య తేజముగను ॥ ౪౧ ॥ ఘను
డు సత్రాజిత్తు కన్యవేడుకతోడ బెండ్లాడివచ్చిన
బిరుదువినవె । నీలాపనిందలు నిశ్చయంబుగ గొంత
నామీద బల్కెడే నాతియతడు । గానచంద్రుడు
పాలతో నగపడినట్లుజాడ కొంచముగంటి జాము
లోన । బడతినేనొక భాద్రపదశుద్ధ చౌతిని దసరం
గ శశిబింబదర్శనమ్ము । గాగనామార్గమున వచ్చిక
లసినాతో । సంపదలబొంది యుండదె సత్యభామ
తరు॥ ౪౨. జగడమన్యాయమై జాంబవంతుని గెల్చి
కానుకదెచ్చింది గాదుబిరుదు । ఎంతమాత్రంబైన
నీయతిశయముచే మిక్కిలి మఱియేమి మేలుతే
దు । బాల్యమందున రామభద్రుండవైయుండి వె
లయవనమునకు వెళ్లినావు । పదునాలుగేడులు వ
రగదమ్ముడునీవు నెలమిసీతతో జరియించినావు ।
గాననీదు ప్రభావము గానబడియె । మర్మమెఱిగితి
నీకీర్తి మహిమగంటి॥ తరు. ౪౩ సుప్రసేనుడుమణి
సూటిగాదాల్చుక వేటాడనడవికి వెడలివచ్చి । నం
తట నొకసింహ మాతనివధియించి మఱిగొంచు
బోయెనమ్మార్గమునను । గనిజాంబవంతుండు ఖండిం

చిద్దానిని దన జేతబట్టుక దర్లిపోయె। నంతసత్రాజి త్తుడనుజుడు రాకున్న శ్రీకృష్ణు డీమాయచేసెన నుచు। వనిత నామీదగట్టెనే వట్టినింద। దెలిసియా వెన్క నామణిదెచ్చినాను॥ తరు. ౭౪ శ్యామలవర్ణ నీ కేమనియిచ్చెనో జాంబవతినినీకు జాగులేక। నీ శాంతవంతంబు నీగుణంబెఱుగక పడతినినీవెంటబం పినాడు। వేరిమినినుదల్లి పెంచిన మొదలుగా ను గ్గుపాలునెఱుంగ వోకన్నాడు। తలిదండ్రులొక చోట తపియించుచుండగా పెరిగినదెఱుగవు వెఱ పులేక। ఆకతాయిపి నీవిటు లవతరించి। పూతనా ఘాతకుడవగు పుణ్యమూర్తి॥ తరు. ౭౫ మాతండ్రి దశరథ మహారాజుగారికి భార్యలుముగ్గురు పడతి వినవె। యామువ్వురిలోగైక యన్యాయముగన న్ను బరగవనమునకుబంపదలచె। రథమెక్కి దశ రథ రాజుతోనాకైక వనములోపును రెండు వర ములడిగె। భరతునిసామ్రాజ్య పట్టాభిషిక్తుగానడ వికి(శ్రీ)రామునంపుటయును। నిట్టిరెండు వరమ్ము ల బట్టియపుడు। పెలదిరో నన్ను నడవికి వెడలు మనిరి॥ తరు. ౭౬ తండ్రిపంపునసీవు తగవనంబున

కేగి చేడెకైకను గల్లలాడదగునె। వనితతోవనవా
స మొనరించినత్తఱి చుప్పనాతికిముక్కు చెక్కు
జేయ। నాచుప్పనాతియు నన్నుతోబోరాడి మా
రీచుబంపెను మాయజేసి। యట్టిమారీచు మాయ
లునెఱుంగకనీవు విల్లుచేతనుబట్టి వెళ్లినావు। దను
జుమనుమాడి వచ్చుచో వనమునందు। సీతగానక
మదిలోన చింతపడవె।తగవులున్నది మన మన్య
తాడిమళ్ల రాజగోపాలరాయయ్య రమణినాథ॥
౪౭॥లక్షపుత్రులుగలలంకేశ్వరునితోడ జగడానికె
వ్వరు చాలగలరె। నెలతరోమఱియారు నెలలకుతే
చెడి కుంభకర్ణునివారుమాల్పగలరె। మిన్నునను
న్నుట్టిమేఘనాదునిఁబట్టి యటివరోయెవ్వరైన నణ
పగలరె।జలధిలోపలశిలల్వ్వాలనొప్పదేలించి వారిధిఁ
గట్టించు వారుగలరె। నాతిరొయెఱుఁగవు రామావ
తార మహిమ। యింతవాడని నాగుణమెంచనేల।
తరుణినాయూరి వేద్యెసుతాడిమళ్లి। రాజ గోపా
లు డంచురే రమణినన్ను। తరు॥ ౪౮. నిర్మింప గల
వాడు నీలు డుండగగదా వారిధిబంధించి వచ్చినా
వు। బడలికచే నిద్రిభ్రమసి యుండగగదా కుంభ

కర్ణునినేల గూల్చినావు । దైవగతికిదప్పదనుజులనం
దఱ సంహారించను నీవు చాలినావు । ఇంతటి వాడ
వై యిందర్జిత్తుని నాగపాశము చే జిక్కఁబడలినావు
నేనెఱుంగుదు నీదుమహత్త్వమిప్పుడు నవ్వరేనన్ను
విన్న వారెవ్వరయిన । దగవు లున్నవి మనమధ్య
తరు॥ ౪౯. మగువరో కాళింగి మడుగులోపలగుబ్రింకి
ఫణిగర్వమే నెడ బాపినాను । వనిత నరయబోయి
వాలి నాక్షణమందు గురిబెట్టి దెబ్బనుగూల్చినాను ।
వనజాక్షిరో ఱాళ్ల వానలు గురియగా బలుకొండ
గొడుగుగా బట్టినాను । పశువులతో జిన్ని బాలుడ
నైయుండి గోవులపాలన్ని గ్రోలినాను । ముదిత
రో యిట్టియవతార మూర్తినైన । నన్ను దూషించ
నిదినీకున్యాయమటవె । తరుణినాయూరి వేర్వను
తరు॥ ౫౦. చెలగుచునీవొక్క చెట్టుచాటుననుండి
వాలిని నేయుటవరుసగాదు । ఊరక పడియున్న
యురగంబుపైనీవు పాదంబు మోపుట ప్రజ్ఞగాదు ।
వానకోసము నీవువలి బట్టియుండగాబర్వతమెత్తు
టబరువుగాదు । మందగొల్లలతోన బొందుగామె
లగుచు బాలన్ని గ్రోలుట లీలకాదు । గానినీమొ

క్క పళ్లిజ్జలు గట్టిబెట్టి । రాజసముతోడ నుండుము
తేజమలర । తగవులున్న పి మనమున్న తాడిమళ్ల ।
తరు॥ ౫౧. రాచకులమున బుట్టి రాజునైయుండగా
రాజసముండదే రమణినాకు । నతివరో యటుగా
కయన్యులకెంద్దైన రాజసంబబ్బునే రమణివినవె ।
నాతిరో వినుపదునాల్గులోకంబులు నొనర నాకు
క్షిలో నునిచికొనుచు । జిన్నతనమ్మున జిన్నెలుజూ
పిన నింతిరో నీవదియెఱుగవటవె । యాదు దానవు
గనుక నీయర్థ మెల్ల । దెలిసి తెలియని తనమెల్లదే
టపడిమె । తరుణి నాయూరి వేర్వినుతాడిమళ్ల ।
తరు॥ ౫౨. చిన్నతనమ్మున జిన్నవాండ్రను గూడి
బాగుగానుందువే పరమపురుష । యవతారమూర్తి
వంచలివేణులందఱు భ్రాంతిచేతనునిన్ను ప్రస్తు
తింప । నాలక్ష్మితోడుత నానందముగ గూడిపొందు
గానుంటివే సుందరాంగ । రమణులందరుగూడిర
వ్వలు బెట్టిన చెట్ల నెక్కుటనీకు చెల్లమగునె । యహో
రకృష్ణావతారము నతిశయంబు । లింతియే కానిమ
జిమిక్కులేమిలేదు । తరు॥ ౫౩. కృష్ణావతారము గు
ణము లెంచగనేల మగువనయ్యవతారమహిమ వి

నవె। రమణిరోమములెల్ల రాహువతారమందాలిం
గనము సేయనలరుచుండ। కోరెన వరములు కృష్ణా
వతారమునందు మీకబ్బెడు నంచు బలుక। వారిరి
మునులు కృష్ణావతారంబున రమణులైకలసిరి క్రమ
ముతోడ। మగువరోనాదు నవతార మహిమలెల్ల
దెలియజెప్పితి నీకును వేడుకడగ। తరు॥ ౫౮.

పాముమీదను జేరి సాము జేసినవాడ వగుటసద్గుణ
మెప్పువచ్చునీకు। పాలీయవచ్చిన పడతి జంపినవా
డ చెలులపైనెన రేల గలుగునీకు। మేనమామను
గంసు మీజిత్రుంచినవాడ నెనరుమాటలనేమి నీకు
ఘనత। పసులగాపరివాండ్రడ పలుకులు వినువాడ
భావజురతినేమి భ్రాంతినీకు। జూచినీమర్మమెన్నెద
సొగసుగాను। వాడవాడల నీపాటి వారిలోన॥ త
రు. ౫౯ పాముమీదను జేరి సాము జేసెదవంటె విష
మైనజంతువు విడువనగునె। పాలీయవచ్చిన పడత
జంపితివంటె దగవుమాలినయట్టి ధర్మమగునె। మే
నమామనుగంసు మీజిద్రుంచితివంటె దుష్టనిగ్ర
హామున దోషమగునె। పసులగాపరివాండ్ల పలుకు
లు వినకుంటె లీలావినోదంపు కేళియగునె। మిగు

లతలపూలు సేతురే మగువలెల్ల। గట్టుబైటను వేసిన కోడవగాడె॥ తరు. ౫౬ నాపుమేలెఱిగించి నా ప్రాణ వల్లభుఁగూర్చి రక్షింపరే కొమ్మలార। నలువొంద గావాని నాయంపుమాటల దయబుట్టనాడరే తరుణులార। కలికిపలుకులవాని కౌతిన్యహృదయంబు గరుగంగ జేయరేకాంతలార। దయగలచెలులైన తఱితీపుబుట్టించి వేగమూతనిదేర వెలదులార। వేసరక మీరునామాట విన్నవించి। యబలతప్పేమి చేసెనీకనుచుబలికి। వెలదులెవ్వరైన ద్వారకా నిలయుడైన। చిన్నికృష్ణుని దేరమ్మచెలియలార॥ తరు. ౫౭ పతినన్నుగూర్చరే రతికర్వుతీర్చరే మదితాప మార్చరే మగువలార। చానమేలెంచరే జాగుచాలించరే నన్ను బాలించరే కన్యలార। కపటంబునీడరే కరుణతోజూడరే కోరికల్దీర్చరే కొమ్మలార। విభుదార్చిగావరే వేడుకల్సేయరే యిదివేళ బ్రోవరేయింతులార। మదన శతకోటిలావణ్య మహితుడైన। చిన్నికృష్ణునదేరమ్మ చెలియలార॥ తరు. కమలాక్షునితోడ రమియించుటకువేగ ముదితర మ్మనినీకు మ్రొక్కనయ్య। వెలనెకిసీ భ్రాంతి విస్తరించి

నయంత విరహాగ్ని జాల విసికెనయ్యా। మంచముపై బవళించి నిద్రింపకసుదతినీ రాకనుజూచునయ్యా। తడవాయె నెడబాసి వేగుచున్నాననని పనిబూనిన న్నిటు బంపెనయ్యా। కమలనాభుడ నామీద గరుణయుంచి। వేగనిసురమ్మనుచు విన్నవించెనయ్యా॥ తరు. ౫౯ ఘనముగానలివేణి కరుణించి సుంత్రైన నాపలుకులనేల నమ్మవమ్మ। నాయందు బతికినన్యాయంబుగానిప్పు డతియసహ్యంబయ్యె సరసిజూడ రాధయు రుక్మిణిరమణియు నాతనిరానియ్య రైరిగారట్టుజేసి। సారసనేత్రునిశ్యామలాంగునిబలభద్రావరజునినాప్రాణసఖునినెపుడు కనులారగనుగొందు నెపుడువాని। జెలిమితో నాదుకౌగిటజేర్చుకొందు। తరు॥ ౬౦.

కమలాక్షిరోనన్ను గరుణింపుమనివేడి నమ్మరే నాపలుకులమ్మలార। అదిగొచంద్రోదయంబాయెని కేలాగువిరహాము సైరింతు వెలదులార। మానక మూర్ఖుడై మదనుండు శరముల వేయదొడంగె నేవెలదులార। పంచబాణుని కెంతపగ గల్గియుండెనో సాధించెనిప్పు డసహాయులార।కరుణ

తోడుత మిరిక గపటము డిగి॥ నన్ను మన్నించి నా
ప్రాణనాథుకడకు। త్వరితముగ నేగియీవేళ దా
డిమళ్ల। రాజగోపాలుపోద్దేరేయమణులార। ౬౧॥
ఉదయమునకు బూర్వమొగనిద్ర మేల్కొని సద
యుడ నిన్ను నేస్మరణసేతు। సూర్యోదయంబున
నూటినేడప్పక దైవముగానిను దలతునెపుడు। నా
స్వామినన్నేలు న్యాయంబు దప్పక కరుణతో బ్రో
వుము కమలనయన। విరహవేదనచేత వేగెదనే
నిట్లు పాలించుమినన్ను పద్మగర్భ। నిత్యమును ని
న్ను బ్రార్థింతు నీలవర్ణ। నాదుకోరిక లీడేర్చునలి
ననాభ॥ తరు. ౬౨ మత్స్యావతార సన్నుతకచ్ఛప
గాత్ర వరహరూపానీకు వందనంబు। నారసింహ
వామనశరీరజమదగ్ని వరతనయానీకు వందనం
బు। రఘువంశతిలకయో రాజీవదళనేత్ర బల
రామ నీకు నావందనంబు। బౌద్ధావతార సంభావి
తనిర్జర వరద కల్క్యవతార వందనంబు। వందన
ము నీకు సంతత మిందిరేశ। నందనందన శ్రీధ
రకుందరదన॥ తరు. ౬౩ ఏలరానేతాళ జాలరా
యికజాలు చాలురాపంతంబు జలజనయన। ౭౦

దుర్గావైతి వేమంపురా యేనాతిమందుతల కెక్క
నో మదనజనక। యేమిరాయిటు వేరు సేతురా
మరుబారి ప్రోతురా యెంతైన దోయజాక్ష। వీడ
రా కపటంబు గూడరానసుపయు జూడరాయీ
వేళ సుందరాంగ। యనుచుబెక్కు విధంబుల నా
తిఁ జెందు నతివ విడనాడగా నీకు సహాయము సనె॥ తిరు
ఙ్కళ వైకుంఠవాసాయ। వారిజనేత్రాయ ద్విజరాజ
సుముఖాయ తేన మోస్తు। జలధరదేహాయ శంఖ
చక్రధరాయ మానితభగాఙ్గాయ తేన మోస్తు। పా
లితసుజనాయ భావజజనకాయ దీనార్తి హార
కాయ తేన మోస్తు। సామజవరదాయ కాసితప
నుజాయ దేవకీతనయాయ తేన మోస్తు। అనిప్ర
కామము లొనరించి యతనిమదిని। గనికరము
దోచునట్టుల గారవించి। తరుణిమిదియని తెలిసి
శ్రీతాడిమళ్ల। రాజగోలు దోడ్తేర పముఖులారా॥

తాడిమళ్ళ రాజగోపాల శతకము.

సంపూర్ణము.

గోదావరిజిల్లా కాకినాడనగరం మసీదుపేట సె 1862 వ యింటియందుండు పండిత

శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సునందు 100 కములు హిందూస్త్రీ లీలాపాటలు కథలు, దండకములు: వైద్యశతకములు వగైరా అనేకానేకములు తెలుగుగ్రంథములు సరసమైన ధరలకు విక్రయించబడును.

ప్రొప్రయిటరు మంచి వేంకటరంగనాథరావు.